క్లుప్తంగా

317జీఓను సవరించాలి

నారాయణపేట: ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులతో 317జీఓ బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ (ఎస్ఎల్‌టీఏ) జిల్లా అధ్యక్షుడు యశ్వంత్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మ్యూచువల్‌కు మరొకసారి అవకాశం ఇచ్చారే తప్ప ఎలాంటి ఉపశమనం ఈ జీఓ ద్వారా ఉపాధ్యాయులకు దక్కలేదన్నారు. స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు ఊసే లేదన్నారు.

భక్తిశ్రద్ధలతో పడిపూజ



మద్దూరు: మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో అయ్యప్ప పడిపూజ ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన మంథ రవీంద్రనాథ్ శర్మగురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ మేరకు.. పాఠశాల విద్యార్థులు, మాలధారులు అయ్యప్ప పాఠాలతో కళాప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్నదానం నిర్వహించారు. పడిపూజకు ఆయా గ్రామాలకు చెందిన అయ్యప్పమాలధారులు హాజరయ్యారు.

సీనియర్ అసిస్టెంట్ బదిలీ

మరికల్: మండల తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ గోపాల్‌రావు నారాయణపేట ఆర్ఐగా బదిలీ అయ్యారు. కాగా ఆయన స్థానంలో దామరగిద్ద మండలంలో ఆర్ఐగా పనిచేస్తున్న శ్రావణ్ మరికల్‌కు సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయినట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన

కొత్తపల్లి: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కళాప్రదర్శన ద్వారా అవగాహన కల్పిస్తున్నామని కళాబృందం సభ్యులు రవిశంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి, నిడ్జింత, భూనీడు గ్రామాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు కళాప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. పల్లె జానపదాల ద్వారా ప్రభుత్వ పథకాలను వివరించామన్నారు. మహాలక్ష్మి, ఉచితబస్సు, రూ.2లక్షల రుణమాఫీ తదితర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కిరణ్, నర్సింహ, సుగుణ, అరుణ, అనిత చెన్నయ్య, తిమ్మారెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు చేపట్టాలి

దామరగిద్ద: కోడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే చేపట్టాలని సీపీఎం నాయకులు గోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి టెండర్లు వేసి నెలలు గడుస్తున్నా పనులు చేపట్టడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతు భరోసా కింద ఎకరాలనికి ఏడాదికి రూ. 15వేలు ఇస్తామన్నా అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందాలన్నారు.

దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



ఊట్కూరు: దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్‌గౌడ్‌కు ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు.. కాంగ్రెస్ నాయకులు భాస్కర్, గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. మారుమూల గ్రామానికి చెందిన దివ్యాంగుల నాయకుడిని రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోవడం హర్షణీయమని అన్నారు. దివ్యాంగుల సమస్యల సాధన కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రత్యేక ఆరాధన ఉత్సవాలు

ఆత్మకూర్: ఆత్మకూర్‌లోని బెత్లహేం ఎంబీ చర్చిలో డిసెంబర్ మొదటి ఆదివారం సందర్భంగా పరిశుద్ధ దినముగా ప్రత్యేకారాధన ఉత్సవాలను నిర్వహించారు. పాస్టర్ రేవా సీపీ జర్మియా ఆధ్వర్యంలో బైబిల్ సూక్తులు వినిపించి, ప్రత్యేక ప్రార్థన చేశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకుడు గొల్ల రామకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో క్రైస్తవులకు అన్నదానం ఏర్పాటు చేశారు.





కొత్తపల్లిలో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



మరికల్‌లో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



ఊట్కూర్‌లో బహుమతులను అందిస్తున్న ఎంఈఓ రవీంద్రచారి

పోటీ పరీక్షలతో మేధస్సుకు పదును

దామరగిద్ద: పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థి దశలో మేధస్సుకు పదును పెట్టె అవకాశం లభిస్తుందని ఎంఈఓ కృష్ణారెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా ఆదివారం మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కేజీబీవీ, జెడ్పీ ఉన్నత, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ మేరకు.. ఎంఈఓ మాట్లాడుతూ.. వివిధ అంశాలపై కాంపిటేటివ్ పరీక్షలు రాయడం ద్వారా సామాజిక అంశాలపై అవగాహన పెరుగుతుందన్నారు. అనంతరం పరీక్షల్లో కంసాన్‌పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వెంకటమ్మ మొదటి బహుమతిని, ఇదే పాఠశాలకు చెందిన పూజ ద్వితీయ బహుమతికి గెలుపొందారు. జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నాజ్నీన్ తృతీయ బహుమతిని పొందారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున్, సత్యనారాయణరెడ్డి, అంజయ్య, సంతోష్, రెడ్డప్ప, అంజిలప్ప, మాణిక్యప్ప, రఘువీర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



దామరగిద్దలో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో ఎంఈఓ కృష్ణారెడ్డి

అత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి..

మక్తల్: ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పునరుద్ధరించదగిన శక్తి వనరులు అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, ఎంఈఓ అనిల్‌గౌడ్, ఉపాధ్యాయులు వెంకట్‌రాములు, చంద్రకళ, వెంకటయ్య, నాగర్జున పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో అనూష, ద్వితీయ స్థానంలో తేజస్విని, తృతీయ స్థానంలో ప్రవళికలు గెలుపొందగా వారికి ఎంఈఓ రామకృష్ణ బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు మల్లేష్, మన్యం, ప్రకాష్ పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని ఎంఈఓ అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం రాఘవేంద్రచారి, జీహెచ్‌ఎం రాజేష్, ఉపాధ్యాయులు రాంగోపాల్, రవీందర్‌రెడ్డి, సంధ్య, రామకృష్ణచారి పాల్గొన్నారు.

ఎమ్మార్సీ భవనంలో..

ఊట్కూరు: మండలంలోని స్థానిక ఎమ్మార్సీ భవనంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు 28మంది పోటీల్లో పాల్గొన్నారు. మొదటి బహుమతి చంద్రలేఖ, అర్చన ద్వితీయ బహుమతి గెలుపొందారు. ఎంఈఓ రవింద్రాచారి, ఉపాధ్యాయులు నారాయణ, కృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతి కన్మనూర్ ఉన్నత పాఠశాలకు చెందిన శివ గెలుపొందగా, రెండవ బహుమతి భవాని గెలుపొందారని ఎంఈఓ మనోరంజని తెలిపారు.

కొత్తపల్లి: మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఎంఈఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో పునరుత్పాదక శక్తివనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి ఎస్. సాగర్, రెండో బహుమతి శంకర్, తెలుగు మాధ్యమం నుంచి భూనీడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్. ఆరవింద్ మొదటి బహుమతి, అనిత రెండో బహుమతి గెలుపొందారు.

ఎంఈఓ ఆధ్వర్యంలో..

మద్దూరు: మండలంలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో రెనివట్ల ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. సింధుజకు మొదటి బహుమతి, మద్దూరు ఉన్నత పాఠశాలకు చెందిన శశాంక్‌సాయికి రెండో బహుమతి, పల్లెర్ల పాఠశాల విద్యార్థి మౌనికకు మూడో బహుమతికి ఎంపికయ్యారు. వీరికి ఎంఈఓ బాలకిష్టప్ప బహుమతులను అందజేశారు. పీఆర్టీయూ నాయకులు భాస్కర్, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో ..



మద్దూర్‌లో ప్రసాంశ పత్రాలను అందజేస్తున్న ఉపాధ్యాయులు



నర్వలో బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

నేటినుంచి సూగురేశ్వరస్వామి ఉత్సవాలు

కృష్ణా: మండలంలోని దేవసూగూర్‌లో వెలసిన శ్రీ సూగురేశ్వరస్వామి ఉత్సవాలు ఈ నెల 2నుంచి ప్రారంభమై 10వ తేదీవరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు.. అర్చకులు విలేకరులతో మాట్లాడుతూ... ఈ నెల 4న ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, మహామంగళ హారతి, 5న సాయంత్రం ప్రభోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 6న ఉదయం అలంకరణ, రుద్రాభిషేకం, సాయంత్రం రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రాల నుంచి వేలాదిమంది భక్తులు హాజరవుతున్నట్లు తెలిపారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చినట్లు తెలిపారు.



ముస్తాబైన స్వామివారి రథోత్సవాలు

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

అమరచింత: కార్తీకమాసంలో చేసే దీపారాధన యోగ సాధన వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు కార్తీకమాసం ఆదివారంతో ముగుస్తుండటంతో పట్టణంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం, అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తకోట కమిటీ, పెబ్బేరు కమిటీ, మద్దిగట్ల కమిటీల అధ్యక్షులు, సభ్యులు విజయ భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాఘవేంద్ర, నరేందర్, పురుషోత్తం, రామచంద్రయ్య, బాలకృష్ణ, పద్మ, శాంతి, అనిత, జ్యోతి, శైలజ పాల్గొన్నారు.

పోలీస్ కృష్ణయ్య త్యాగం చిరస్మరణీయం



మక్తల్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: ప్రత్యేక తెలంగాణ కోసం అమరుడైన కానిస్టేబుల్ కృష్ణయ్య వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆదివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో మొట్టమొదటగా ప్రాణాలు అర్పించిన కానిస్టేబుల్ కృష్ణయ్య సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీరెడ్డి, కోళ్ల వెంకటేష్, చంద్రశేఖర్, నర్సింహులు, లక్ష్మన్, కిష్టప్ప, అశోక్, గోవర్ధన్, రవికుమార్ పాల్గొన్నారు.

దామరగిద్ద: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ కృష్ణయ్య త్యాగం చిరస్మరణీయమని మండల అధ్యక్షుడు మొగులప్ప అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉద్యమంలో ఆయన చేసిన త్యాగాన్ని కొనియాడారు. సుభాష్, వన్నాడ చంద్రకాంత్, చాపలి శ్రీనివాస్, నీటి వెంకట్రాములు, జల్లప్ప వెంకటేష్, పాల్గొన్నారు.



దామరగిద్దలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కోస్గి రూరల్: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ కృష్ణయ్య సేవలు మరువలేనివని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శివాజీ చౌరస్తాలో ఆయన సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తుడుం శ్రీనివాస్, అనంతయ్య, కోటగడ్డ వెంకటయ్య, నర్సింహులు, వెంకట్, అరుణ్ పాల్గొన్నారు.

నేడు పేటకు గుమ్మడి నర్సయ్య రాక

నారాయణపేట: జిల్లా కేంద్రానికి ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు రానున్నట్లు సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో మధ్యాహ్నం రెండు గంటలకు జిలాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆయనతోపాటు సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కేజీ రామచంద్రారెడ్డి, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యం

- వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు



ఆత్మకూర్: బలవంతుల నుంచి బలహీనులను కాపాడడం ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యం, విధినిర్వహనలో బాగమని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పదవీ విరమణ పొందిన ఆత్మకూర్ ఏఎస్ఐ బీచుపల్లిని పూల మాల శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. బీచుపల్లి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని వివిధ పోలీస్‌స్టేషన్లలో 36 ఏళ్లపాటు అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అంటేనే సంతోషం, బాధల సమ్మిళితమని విరమణ తర్వాత కుటుంబ సభ్యులకు సమయమిచ్చి సేవా కార్యక్రమాలు చేపడుతూ జీవితాన్ని హాయిగా గడపాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ శివకుమార్, ఎస్ఐలు నరేందర్, శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, నాయకులు రవికుమార్‌యాదవ్, గడ్డమీది శ్రీను, తులసీరాజ్ యాదవ్, ఏఎస్ఐ బీచుపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సింహగర్జనకు తరలిన మాలలు



మాగనూర్ నుంచి తరలివెళ్తున్న నాయకులు

మరికల్: మండలంలోని పలు గ్రామాల నుంచి ఆదివారం హైదరాబాద్‌లో జరిగే సింహగర్జన బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పి ంచి వాహనాలలో వెళ్లారు. సత్యనారాయణ, తిరుపతయ్య, వెంకటేష్, జనార్ధన్, రవి, నర్సింహులు, అంజి, రామకృష్ణ, రఘు, చందర్, అశోక్ ఉన్నారు.

కృష్ణా: మండలంలోని ఆయా గ్రామాల నాయకులు ప్రత్యేక వాహనాల్లో బయలు దేరారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. నాయకులు మహాదేవ్, సురేష్, అనిల్, మల్లికార్జున్, సుభాష్, మారుతి పాల్గొన్నారు.

మాగనూర్ : మాలల సింహగర్జన కార్యక్రమంలో భాగంగా స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారీసంఖ్యలో తరలివెళ్లారు. వారు మాట్లాడారు.. మన హక్కుల పరిరక్షణ కోసం అంబేడ్కర్ వారసులుగా ఉద్యమంలో భాగ్యస్వాములం కావాలని పిలుపునిచ్చారు. సగరం రమేష్, మధు, రాఘవేంద్ర, మారెప్ప, వెంకటయ్య ఉన్నారు.



కృష్ణానుంచి..

భగవద్గీత కంఠస్థ పోటీల్లో ప్రతిభ

మరికల్: మండల కేంద్రంలోని శ్రీవాణి పాఠశాలల్లో టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండలంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలకు చెందిన కృష్ణవేణి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి, రెండవ బహుమతి నిహారిక, జూనియర్ విభాగంలో వెంకటేష్ జిల్లా ద్వితీయ బహుమతి అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కో- ఆర్డినేటర్ డాక్టర్ ఉత్తరపల్లి రామాచార్యులు, తారకం, శ్రీశైలం, భూమానంధాస్వామి, రజిని, ఉమాదేవి, చెన్నయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



బహుమతులతో విద్యార్థులు

కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేయాలి



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి బాల్‌రాం

మాగనూర్: అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. భవన కార్మికులకు అందించే సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దని పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌లకు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సరైన సమయంలో కార్డులు రెన్యూవల్ చేయక బోర్డు ద్వారా అందే ప్రయోజనం పొందడం లేదన్నారు. కార్మికుల కార్డులు ప్రభుత్వమే రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కార్డుతో సంబంధం లేకుండా సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పి. ఆంజనేయులు, నర్సింహులు, కుమ్మరి మారెప్ప, రమేష్, మల్లేష్, వీరేష్, వెంకటయ్య, రాజు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మరికల్: మండలంలోని ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే చొరవ చూపాలని బీఆర్ఎస్ నాయకులు వీరబసంత్, జగదీష్, నారాయణ అన్నారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని చిత్తనూర్ శివారులోని సర్వే నంబర్ 97, 163లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు అక్టోబర్ 21న అధికారులు స్థల పరిశీలన చేసి ఎంపిక చేసినట్లు తెలిపారు. దినదిన అభివృద్ధి చెందుతున్న మండలంలోని ఈ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల నిర్మాణానికి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయన్నారు. అధికారులు సర్వేచేసి స్థలాలను గుర్తించి ఇక్కడే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొండప్ప, రాజారెడ్డి, నర్సింహులు, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

జిల్లా బాలికల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపిక

మరికల్: మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం జిల్లా బాలికల సీనియర్ జట్టు ఎంపికచేసినట్లు కబడ్డీ సెలక్షన్స్ కా ర్యదర్శి బాల్‌రాజ్ తెలిపారు. అనంతరం కబడ్డీ జట్టును ఎంపిక చేశామన్నారు. డిసెంబర్ 7నుంచి 10 వరకు హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పీఈటీలు పాల్గొన్నారు.



ఎంపికైన కబడ్డీ జట్టుతో పీఈటీలు

రైతులకు భరోసా ఇవ్వని సీఎం

నారాయణపేట: మహబూబ్‌నగర్‌లో జరిగిన రైతు పండుగలో సీఎం రేవంత్ రైతులకు భరోసా ఇవ్వలేదని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో ప్రశ్నించారు. పూర్తిస్థాయి రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకుండా రైతులు పండుగ ఎలా చేసుకుంటారని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా మహబూబ్‌నగర్‌లో ఏర్పాటుచేసిన రైతుపండగ సభకు వచ్చిన సీఎం వరాల జల్లు కురిపిస్తాడనుకుంటే రైతుల, ప్రజల ఆశలను నిరాశపరిచారన్నారు.

భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు



మరికల్‌లో ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



నర్వ శివాలయంలో హారతి ఇస్తున్న అర్చకులు, భక్తులు

నర్వ: కార్తీక మాసం అమావాస్య సందర్భంగా మండలంలోని శివాలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో శివాలయాల్లో అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు, బిల్వార్చన, కార్తిక దిపోత్సవం నిర్వహించారు. నర్వ శివాలయంలో అర్చకులు స్వామివారికి అర్చకులు సిద్ధయ్య అభిషేకాలు, అర్చనలు సాయంత్రం ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ, రాత్రికి అఖండ భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

మరికల్: : కార్తీకమాసం చివరి రోజైన ఆదివారం అమావాస్య పర్వదినం సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు తీర్థప్రసాదాలతోపాటు అన్నదానం నిర్వహించారు.